## అధ్యాయము 3

# మోషేకు దేవుని పిలుపు

## (భాగము 1)

అధ్యాయములు 3 మరియు 4లో మోషే దేవుని చేత పిలువబడుటను గూర్చి చెప్పబడింది. మిద్యానులో మోషే తన మామయైన యిత్రో వద్ద మందకాపరి వలె పని చేసాడు. హోరేబు పర్వతము వద్ద, మండుచున్న పొదలో దేవుడు మోషేకు కనిపించాడు. ప్రజల పట్ల ఆయనకున్న గొప్ప కనికరము వలన, ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి విడిపించుటకు ఆయన మోషేను పిలచాడు (3:1-10).

మొదట, "ఎంతటివాడనని" మోషే అడిగాడు. ఇది అతడు ఉద్యోగమును (పనిని) చేయలేనివాడుగా సూచిస్తుంది. ఆయన మోషేకు తోడుగా ఉంటానని చెప్తూ దేవుడు సమాధానం ఇచ్చాడు (3:11, 12). రెండవదిగా, ఆయన ప్రజల యొద్దకు పోయినప్పుడు, ఏ పేరుతో నేను దేవునిని గుర్తించాలి అని మోషే అడిగాడు. ఆయన పేరు "నేను ఉన్నవాడను" అని దేవుడు స్పందించాడు, అదనంగా వారి పితరులు ఆరాధించిన వాడు ఆయనే అని చెప్పాడు (3:13-15). అప్పుడు దేవుడు ప్రజలను విమోచించడానికి మోషేను పిలచి, ఆయన చేసినప్పుడు ఏమి జరుగుతుందో కూడా చెప్పాడు: ఫరో ఆయన మాట ఆలకించడు, కానీ చివరకు దేవుని అద్భుతాల చేత ఒప్పించబడి, మరియు తుదకు ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడచి, వారితో పాటు ఐగుప్తీయుల బహుమతులను తీసుకువెళ్తారని చెప్పాడు (3:16-22).

### మోషే దేవునిని ఎదుర్కొనుట (3:1-6)

**1మోషే మిద్యాను యాజకుడైన యిత్రో అను తన మామ మందను మేపుచు, ఆ
మందను అరణ్యము అవతలకు తోలుకొని దేవుని పర్వతమైన హోరేబుకు వచ్చెను. 2ఒక
పొద నడిమిని అగ్నిజ్వాలలలో యెహోవా దూత అతనికి ప్రత్యక్షమాయెను. అతడు
చూచినప్పుడు అగ్నివలన ఆ పొద మండుచుండెను గాని పొద కాలిపోలేదు. 3అప్పుడు
మోషే - ఆ పొద యేల కాలిపోలేదో నేను ఆ తట్టు వెళ్లి యీ గొప్పవింత చూచెదననుకొనెను.
4దానిని చూచుటకు అతడు ఆ తట్టు వచ్చుట యెహోవా చూచెను. దేవుడు ఆ పొద
నడుమనుండి - మోషే మోషే అని అతనిని పిలిచెను. అందుకతడు - చిత్తము ప్రభువా
అనెను. 5అందుకాయన - దగ్గరకు రావద్దు, నీ పాదముల నుండి నీ చెప్పులు విడువుము,**

**నీవు నిలిచియున్న స్థలము పరిశుద్ధ ప్రదేశము అనెను. [6]మరియు ఆయన - నేను నీ తండ్రి దేవుడను, అబ్రాహాము దేవుడను ఇస్సాకు దేవుడను యాకోబు దేవుడను అని చెప్పగా మోషే తన ముఖమును కప్పుకొని దేవునిపైపు చూడ వెరచెను.**

**వచనము 1.** మిద్యానులో **మోషే** పరిస్థితిని గూర్చి అధ్యాయము 3 వివరిస్తు ఆరంభిస్తుంది. మందకాపరి వలె తమ **మామ యొద్ద** పనిచేసాడు. ఇక్కడ తన మామ **మిద్యాను యాజకుడైన . . . యిత్రోగా** పిలువబడ్డాడు; యిత్రో "రగూయేలు"గా కూడా పిలువబడ్డాడు (2:18). మోషే తన సొంత ప్రజలను మరియు కుటుంబమును విడచి; యిత్రో కుటుంబంలో భాగమయ్యాడు. యిత్రో అతనికి మామ కంటే కూడా తండ్రి వలె ఉన్నాడు.

"మిద్యాను యాజకుడు" యిత్రో, లేదా రగూయేలు. అతడు ఏ విధంగా లేదా ఏ మతానికి యాజకుడు? వాక్యభాగంలో చెప్పబడకపోయినప్పటికీ, ఒక ఆలోచన ఏంటంటే అతడు దేవునిని ఆరాధించువాడు. ఇశ్రాయేలుకు వెలుపల నున్నవారు నిజమైన ఒకే దేవునిని నమ్మారు మరియు ఆరాధించారనడానికి మెల్కీసెదెకు కథనంతో (ఆది. 14:18, 19) సహా ఇది తదుపరి రుజువు కావచ్చు.[1] మిద్యానీయులు అబ్రాహాము వారసులు; వారిలో అబ్రాహాము విశ్వాసమును పంచుకొన్న ప్రజలు ఉండియుండవచ్చు.

యిత్రో యాజకునిగా గుర్తించబడ్డాడు కాబట్టి, మోషే ఈ మూలం నుండే దేవుని గురించి నేర్చుకొన్నాడు మరియు "యెహోవా"గా (Yahweh) అరాధించబడుట అనేది మిద్యానీయుల నుండే ఆవిర్భవించబడిందని కొంతమంది నమ్మకం. అయితే, ఐగుప్తులోనున్న తన సొంత ప్రజల మధ్యనే మోషే తన విశ్వాసమును పెంపొందించుకోడానికి అవకాశం దక్కింది. ఐగుప్తులోనున్న ఇశ్రాయేలీయులు ఇతర మతం లేక విశ్వాసం లేక ఇతర దేవతలయందు నమ్మికయుంచారని చెప్పుటకు ఒకడు బైబిల్ కథనము యొక్క ఖచ్చితత్వమును తిరస్కరించవలసి ఉంటుంది. తదుపరి, మిద్యానీయులు అబ్రాహాము వారసులు గనుక (ఆది. 25:1-6), ఒక విధంగా యాజకులతో వారు నిజమైన ఒకే దేవుణ్ణి ఆరాధించువారు - ఆ యాజకులు తప్పనిసరిగా దేవుని చేతనే అధికారం పొందనవసరం లేదు. ఇశ్రాయేలు మరియు మిద్యాను మతాలు ఒకే మూలం నుండి ఆవిర్భవించినవి: అబ్రాహాము విశ్వాసం.

మోషే మందను . . . **హోరేబు పర్వతం వైపు నడిపించాడు.** స్పష్టంగా, ఈ పర్వతం హోరేబుగా మరియు సీనాయిగా కూడా పిలువబడింది.[2] ఆయన ఇశ్రాయేలీయులను మోషే మందను కాయుచున్న ప్రదేశమునకు నడిపించెననునది దేవుని దైవాధీన ఘటనయని స్పష్టమౌతుంది. అక్కడ జరుగబోయే దానిని గూర్చి హోరేబు ఇక్కడ "దేవుని పర్వతం"గా పిలువబడింది. దేవుడు మోషేకు ఈ పర్వతంపై ప్రత్యక్షమౌతాడు, మరియు తరువాత ఈ పర్వతం పైనే ఆయన ధర్మశాస్త్రమును కూడ ఇస్తాడు. కథనంలో జరుగబోయే వాటిని గూర్చి ఉపయోగించబడిన పదం రానున్న కాలములో జరగబోవు వాటిని గూర్చి తెలియజేస్తుంది.[3]

**వచనములు 2, 3.** సాంకేతికంగా "theophany"గా పిలువబడే దేవుని ప్రత్యక్షతను గూర్చి తెలియజేస్తూ ఈ కథనము కొనసాగించబడింది. మండుచున్న **పొదలో** దేవుడు

**మోషేకు ప్రత్యక్షమాయెను** గాని **పొద కాలిపోలేదు**. పాత నిబంధనలో ప్రవక్తలను పిలచే విధానంలో దేవుని ప్రత్యక్షత ఒక భాగంగా వచ్చింది (యెష. 6; యిర్మీ. 1; యెహె. 1). మోషే పిలుపు ఇతర కథనములతో అనగా గిద్యోను పిలుపుతో (న్యాయాధి. 6:11-24) మరియు యిర్మీయా పిలుపుతో (యిర్మీ. 1:4-9) సారూప్యతను కలిగియుంది. ఇది తరువాత ప్రవక్తలను పిలువడానికి ఒక మాదిరిగా ఉంది.[4]

మోషేకు ప్రత్యక్షమైన **దేవుని దూత** గొప్ప వ్యాఖ్యానమునకు కారణమైయ్యింది. పాత నిబంధన గ్రంథంలో అతడు అనేకమార్లు చెప్పబడ్డాడు. ఇక్కడ ఆయన దేవుడే; వచనము 6 ప్రకారంగా ఈ దూత ఈ విధంగా చెప్పింది, "నేను నీ తండ్రి దేవుడను, అబ్రాహాము దేవుడను . . ." ఈ వాక్యభాగంలో "దేవదూత ఎవరంటే దేవునికి క్రింద ఉన్న పరలోక జీవి కాదు గాని భూమిపై ప్రత్యక్షమైన యెహోవా (Yahweh)" అని కొన్ని మూలాలు చెప్తున్నాయి.[5]

మండుచున్న పొద అనేది నిర్గమకాండములో నున్న అద్భుతాలలో మొదటిది. పాత నిబంధన చరిత్రలో అద్భుతాలు సాధారణంగా ఉండేవి కావు. ఇశ్రాయేలు చరిత్రలో కొన్ని సందర్భాలలో అవి "కలిసియుండేవి": ఉదాహరణకు, నిర్గమకాండములో మరియు కనాను ఆక్రమణలో మరియు ఏలీయా మరియు ఎలీషా యొక్క ప్రవచన పరిచర్యలో. ఇశ్రాయేలీయులు క్లిష్ట పరిస్థితుల్లో - దేశ మనుగడకు ముప్పు వచ్చినపుడు అద్భుతాలు జరిగేవి. ఈ అద్భుతము యొక్క కేంద్రం ఏంటంటే పొదలో అగ్ని మండుచున్నది గాని పొద కాలిపోలేదు ఇది బహుశా దేవుని చిహ్నం కావచ్చు లేదా అతని ఉనికి యొక్క ప్రత్యక్షత కావచ్చు, ఎందుకంటే దేవుని ఉనికి అగ్ని చేత తెలియజేయబడుతుంది.[6]

**వచనము 4.** మండుచున్న పొదలోనుండి, **మోషే మోషే . . . అని దేవుడు అతనిని పిలచెను**. మోషే పేరు ఒకసారి కాకుండా రెండుమార్లు పిలవడం ఆ క్షణం యొక్క ప్రాముఖ్యతను మరియు ఆజ్ఞ యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది. **చిత్తము ప్రభువా**, అను మోషే స్పందన దేవుడు చెప్పేదానిని వినుటకు ఆయన ఇష్టపడుతున్నట్లు సూచిస్తుంది. మోషే స్థిరమైన స్పందన అతనికి నాణ్యతను ఇచ్చింది. ఇది ఇంతకు మునుపు దేవుని పిలుపుకు అబ్రాహాము ఇచ్చిన స్పందన వలె (ఆది. 22:1) మరియు తరువాత అతని పిలుపుకు తదుపరి స్పందనల వలె అనగా సమూయేలు స్పందన వలె (1 సమూ. 3:4-8) మరియు యెషయా స్పందన వలె (యెష. 6:8) ఉంది.

**వచనము 5.** ఆ స్థలము **పరిశుద్ధ స్థలము** అని దేవుడు చెప్పాడు. దేవునికి ముందు కొన్ని పూర్వ ప్రతిష్ఠితలుగాంచినది కాబట్టి అది "పరిశుద్ధ స్థలము" కాదు; కాని దేవుడు అక్కడ ప్రత్యక్షమయ్యాడు గనుక అది పరిశుద్ధమైనది. ఒక విధంగా, దేవుడు పరిశుద్ధతను నేలలోనికి పంపాడు - ఆయన అక్కడ నుండి వెళ్లిపోయిన తరువాత ఆ నేలలోనిలిచియుండని పరిశుద్ధత. (తన) **చెప్పులను వెలుపల విడువమని** దేవుడు మోషేకు ఆజ్ఞాపించెను ఇది ఆ స్థలము యొక్క పరిశుద్ధతను ఒత్తి చెప్తుంది. పరిశుద్ధ స్థలంలోకి వెళ్లేముందు చెప్పులను తీసివేయడం ప్రాచీన సంప్రదాయం (యెహో. 5:15 చూడండి).[7]

**వచనము 6. అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబుల** ద్వార అరాధించబడిన

దేవుడు తానేనని మోషేకు బయలుపరచుకొన్నాడు. నిర్గమకాండము యొక్క కథనము అనేది ఆదికాండములో మొదలైన కథనమునకు కొనసాగింపు అని ఇది ఒత్తి చెప్తుంది.

దేవుడు తన గురించి బయలుపరచిన తరువాత, ఆయన ఈ విధంగా చెప్పాడు, **నేను ఉన్నవాడను**, తన ప్రజలతో ఆయన సంభాషణను ఆరంభించే ముందు ఇది సహజంగా ఉపయోగించే పద్ధతి. ఉదాహరణకు, ఆయన ఇలా చెప్పాడు, "కల్దీయుల ఊరను పట్టణంలో నుండి నిన్ను ఇవతలకు తీసుకువచ్చిన యెహోవాను నేనే" (ఆది. 15:7); "నేను సర్వశక్తిగల దేవుడను [אֵל שַׁדַּי, 'El Shadday]" (ఆది. 35:11); "నేను నీ తండ్రియైన అబ్రాహాము దేవుడను" (ఆది. 26:24); "నేను నీ తండ్రియైన అబ్రాహాము దేవుడను ఇస్సాకు దేవుడైన యెహోవాను" (ఆది. 28:13). పాత నిబంధన గ్రంథంలో, దేవుడు తరచు అతనిని గూర్చి "నీ పితరుల దేవుడను" లేదా "అబ్రాహాము [మరియు/లేదా ఇస్సాకు మరియు/లేదా యాకోబు] దేవుడను అని సూచించాడే" గాని అబ్రాహాము పితరుల దేవుడను అని ఎప్పుడూ కూడ ఆయన అబ్రాహాముతో అనలేదు. అందుచేత Nahum M. Sarna అబ్రాహాముకు మరియు అతని ముందు వచ్చిన వారికి మధ్య విభిన్న విరామం ఉందని చెప్పాడు.[8]

**మోషే** దేవుని ప్రత్యక్షతకు **తన ముఖమును కప్పుకొని దేవునివైపు చూడ వెరచెను**. "బైబిల్లో దైవ ఉనికితో దేవుని ప్రత్యక్షత యొక్క అద్భుతమైన అధిక అనుభవం గాయమును మరియు భయమును పుట్టిస్తుంది," అని Sarna వివరించారు.[9] దేవుని ముఖమును చూచుట ద్వార వచ్చే ప్రమాదమును గూర్చి వాక్యభాగంలో అనేక ఉదాహరణలు ఇవ్వబడ్డాయి (ఆది. 32:25, 31; నిర్గమ. 33:20; న్యాయాధి. 6:22, 23; 13:22 చూడండి). పూర్తిగా పరిశుద్ధుడైన మరియు శక్తివంతుడైన దేవుని సమక్షంలో ఉండడం ద్వార వచ్చే ప్రమాదంతో సహా, దేవుని సమక్షంలోకి వచ్చే వ్యక్తి తన యొక్క నిరర్థకతను మరియు అసమర్థతను గ్రహించకుండా ఉండలేడు. అందుచేత, దేవుని సమక్షమునకు సహజ మరియు నిజమైన స్పందన అనేది వినయమునకు మరియు పశ్చాత్తాప వైఖరికి సాదృశ్యం. యెషయా దేవునిని ఎదుర్కొన్నప్పుడు ఈ గుణములు విశదీకరించబడినవి (యెష. 6:5).

## దేవుని ఉద్దేశాలు (3:7-9)

**7మరియు యెహోవా యిట్లనెను - నేను ఐగుప్తులోనున్న నా ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని, పనులలో తమ్మును కష్ట పెట్టువారినిబట్టి వారు పెట్టిన మొరను వింటిని. వారి దుఃఖములు నాకు తెలిసే యున్నవి. 8కాబట్టి ఐగుప్తీయుల చేతిలోనుండి వారిని విడిపించుటకు, ఆ దేశములోనుండి విశాలమైన మంచి దేశమునకు అనగా కనానీయులకు హిత్తీయులకు అమోరీయులకు పెరిజ్జీయులకు హివ్వీయులకు యెబూసీయులకు నివాసస్థానమై, పాలు తేనెలు ప్రవహించుదేశమునకు వారిని నడిపించుటకును దిగివచ్చి యున్నాను. 9ఇశ్రాయేలీయుల మొర నిజముగా నాయొద్దకు చేరినది, ఐగుప్తీయులు వారినిపెట్టుచున్న హింస చూచితిని.**

**వచనములు 7, 8.** ఇశ్రాయేలీయులను **ఐపుప్తు** నుండి బయటకు తెచ్చుటకు దేవుడు మోషేను తన ప్రతినిధిగా ఎన్నుకొన్నప్పుడు ఆయన తన ఉద్దేశాలను నిర్దేశించాడు. దేవుడు తన ప్రజలను విడిపించాలనే ప్రణాళికను అమలుపరచుట ప్రారంభించినప్పుడు రెండు ఆలోచనలు దేవునిని ప్రేరేపించాయి. ఒకటి శ్రమనొందుతున్న తన ప్రజలపై ఆయన కనికరం. **నేను ఐగుప్తులో నున్న నా ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని** అని ఆయన చెప్పెను. ఆయన యొక్క మరొక ఆలోచన ఏంటంటే అతని దీర్ఘ ప్రణాళికయైన ప్రజలను ఐగుప్తులో నుండి విడిపించి మరియు కనాను దేశమునకు వారిని తెచ్చుట (ఆది. 15:13-16; 46:1-4; 48:21; 50:24, 25). పర్యవసానంగా, **ఐగుప్తీయుల చేతిలోనుండి వారిని** [ఇశ్రాయేలు] **విడిపించుటకును** మరియు **వారిని . . . పాలు తేనెలు ప్రవహించుదేశమునకు వారిని నడిపించుటకు దిగివచ్చియున్నాను**.

"పాలు తేనెలు ప్రవహించు దేశము" అను పరిభాష దేశము యొక్క గొప్పతనమును తెలియజేయుటకు ఉపయోగించబడింది; ఇవి సంచారస్తుల కళ్లలో ఆహారము దానిని ఒక స్వర్గంగాచేసింది.[10] ఈ వ్యక్తీకరణ ఇంచుమించు ఇరవైసార్లు కనిపిస్తుంది మరియు దేశము యొక్క భూసారమును తెలియజేస్తుందని Sarna చెప్పాడు; ఇది "భూసారమునకు రూపకం" అని నొక్కి చెప్పాడు.[11] "తేనె" (דְּבַשׁ, *d^e^bash*) అనేది తేనెటీగల తేనెను ఇది సూచించదు కానీ ద్రాక్ష మరియు ప్రత్యేకముగా ఖర్జూర రసము నుండి ఉత్పత్తయ్యే చిక్కటి తీపి పానకమును సూచిస్తుందని ఆయన తెలియజేశాడు.[12] ఇతర వ్యాకరణకర్తలు అది నిజంగా తేనెటీగల తేనె అని చెప్తారు.[13] అనేక సందర్భాల్లో *d^e^bash* అనేది కేవలం తేనెటీగల తేనెను సూచిస్తుంది (న్యాయాధి. 14:8; 1 సమూ. 14:27; కీర్త. 19:10; సామెతలు 16:24; పరమ. 4:11; 5:1).

దేశము ఆరుగురు ప్రజలకు స్వదేశం అని చెప్పబడింది: **కనానీయులు**, **హిత్తీయులు**, **అమోరీయులు**, **పెరిజ్జీయులు**, **హివ్వీయులు**, మరియు యెబూసీయులు. ఇశ్రాయేలీయులకు శుభవార్త ఏంటంటే కనాను ఫలభరితమైన భూమి; చెడ్డవార్త ఏంటంటే దేశమంత ఆక్రమింపబడింది, అంటే దేవుడు వారిని కనానుకు తీసుకువచ్చినప్పుడు ఇశ్రాయేలీయులు ఆ రాజ్యాలతో ఎలాగైనా వ్యవహరించాలి. కనానులో తీవ్రమైన "జాతి సంక్లిష్టత" పై Sarna వ్యాఖ్యానించాడు, ఇది నిర్గమకాండంలో చెప్పబడిన రాజ్యాల ద్వార స్పష్టపరచడం మాత్రమే కాకుండా యెహోషువా ముప్పై ఒకటి రాజ నగరాలను స్వాధీనపరచుకొన్నాడన్న సత్యమును బట్టి కూడా స్పష్టపరచబడుతుంది (యెహో. 12). పాలస్తీనా భూగోళ పరిస్థితులు ఈ సంక్లిష్టతకు కారణం కావచ్చు. దేవుడు మోషేకు ప్రత్యక్షమైన సందర్భంలో దేశముల పేర్ల పట్టికను చేర్చుటలోని "అర్థం ఏమిటంటే ఇశ్రాయేలు ప్రజలు . . . అనేక జాతులకు ఈ భూమిని గృహముగా చేసిన ఈ బలమైన విభజనాత్మక శక్తులను ఎదురించుటకు మరియు జయించుటకు ఏర్పరచబడియున్నారు."[14]

కనానులో నివశించువారి పేర్లు అదే క్రమంలో 3:17లో మరియు న్యాయాధి. 3:5లో కనుగొనబడ్డాయి. అదే పేర్లు వేరే క్రమంలో 23:23, 33:2, 34:11, మరియు యెహో. 12:8లో కనిపిస్తాయి. సంఖ్యాకాండము 13:29 ప్రకారంగా, అమాలేకీయులు దక్షిణంలోనున్న నెగెవు ప్రాంతంలో నివసించారు; హిత్తీయులు, యెబూసీయులు,

మరియు అమోరీయులు పర్వత ప్రదేశంలో నివసించారు; మరియు కనానీయులు యోర్దాను నది సమీపంలో నివసించారు. ద్వితీ. 7:1 యేడు రాజ్యాల పేర్లు ఇస్తుంది, ఆది. 15:19-21 పది రాజ్యాలను గూర్చి చెప్తుందని R. Alan Cole చెప్పాడు.[15] అలా చెప్పిన తరువాత ఈ రాజ్యాలు "సాధారణ చారిత్రక సాంప్రదాయాల"ను పంచుకొన్నారనుటకు రుజువులు లేవు, నిర్గమ. 3:8లో క్రింది చెప్పబడిన ప్రకారంగా ఆయన ఆరు ప్రజల సమూహాలను గూర్చి వివరించాడు:

> *కనానీయులను* అను పదము ఫోనీసియన్లు తమ గురించి వివరించుటకు చాలాకాలం తరువాత కూడా ఉపయోగించారు; అంటే "వ్యాపారాలు" అని అర్థం. *హిత్తీయులు* అను పదము ఉత్తర దిక్కులోనున్న అధునాతన హిత్తీయుల సామ్రాజ్యం నుండి వలస వచ్చిన సమూహాలు కావచ్చు . . . (cf. ఆది. 23). సీహోను మరియు ఓగు, తూర్పు యోర్దానులో స్థిరపడిన రాజులు *అమోరీయులుగా* పిలువబడ్డారు (సంఖ్యా. 21:21); కాబట్టి యూదయ కొండలలో ఐదుగురు రాజుల సంకీర్ణం (యెహో. 10:5). మూలాధారంగా *amurru* అను పదం యొక్క అర్థం "పాశ్చాత్య" మరియు స్థిరపడిన మెసొపొతమియులు పశ్చిమ దిక్కున తమ పొరుగువారైన సంచారకులకు ఇచ్చిన పేరు. *పెరిజ్జీయుడు* "గ్రామస్థుడు" కావచ్చు, బహుశా ఆధునిక "అన్యమత" అను అమర్యాద పద్ధతిలో వాడబడినదిగా ఉండవచ్చు, కానీ దీని ప్రత్యమ్నాయం Hurrian మూలం కావచ్చు (ఉదా. "కెనిజ్జీయుడు"). *హివ్వీయులు* "హోరీయులకు" [ఉపయోగించబడినట్లు] అనిపిస్తుంది. అలాగైతే, ఒక సహస్రాబ్ది ముందు హుర్రేనీయుల రక్తము జయించినది కాకపోతే వారు పేరును కాపాడుకొనేవారు (ఉపయోగించినట్లుగా) కనిపిస్తుంది . . . గిబోనీయులు సమాఖ్యలో హివ్వీయులుగా వర్ణించబడ్డారు (యెహో. 9:7). యెబూసీయులు యెబూసు లేదా యెరూషలేము ప్రాంత ఆదిమ నివాసులు (అమోరీయులుగా కూడా పిలువబడ్డారు, యెహో. 10:5).[16]

**వచనము 9.** ఇశ్రాయేలీయుల **కన్నీరు** దేవుడు విన్నాడు, మరియు **ఐగుప్తీయుల** చేతిలో వారనుభవించిన **శ్రమను** ఆయన **చూసాడు.** ఈ భాగం పునరావృతమవుతున్నట్లు తెలుస్తుంది: వచనములు 7 మరియు 9 ఇంచుమించు సమానం. ఈ పునరావృతంలో క్లిష్టమైన పండితులు రెండు వేరువేరు మూలాలను చూస్తున్నారు.[17] అయితే, ఈ వచనాలు సాహిత్య పరికరాన్ని ఉపయోగిస్తుంది అదేంటంటే "chiasm," దానిలో సమాంతర అంశాలు ABBA నమూనా ప్రకారం ఉంటుంది. ఈ క్రమం ఒత్తి చెప్పుటకు ఉపయోగపడింది మరియు ప్రత్యేకంగా ఆ క్రమ కేంద్రంలోనున్న దానిని ఒత్తి చెప్పుటకు ఉపయోగపడింది. ఈ క్రమం ప్రకారంగా విభజింపబడిన వచనాల నిర్మాణక్రమం క్రింది ఇవ్వబడింది:

- A1: "నేను . . . ఐగుప్తులో నున్న నా ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని" (3:7).
  - B1: "వారి కష్టమును చూచి . . . వారు పెట్టిన మొరను వింటిని" (3:7).
    - C1: "కాబట్టి ఐగుప్తీయుల చేతిలోనుండి వారిని విడిపించుటకు . . . నేను వచ్చితిని" (3:8).

C2: "మంచి దేశమునకు . . . వారిని నడిపించుటకు [నేను వచ్చితిని]" (3:8).

B2: "ఇశ్రాయేలీయుల మొర నాయొద్దకు చేరినది" (3:9).

A2: "ఐగుప్తీయుల నుండి [వస్తున్న] శ్రమను నేను చూచితిని" (3:9).

A1 అని చేపబడిన ప్రకటనకు A2 అని చెప్పబడిన ప్రకటన సమాచారమును జతచేస్తుంది: ఐగుప్తీయులు బాధకు మూలం. B2లో కనబడని సమాచారమును B1 కలిగియుంది: ఇశ్రాయేలీయుల శ్రమను దేవుడు చూస్తున్నాడు. తరువాత, A మరియు B ప్రకటనలు C ప్రకటనపై దృష్టి పెట్టడానికి పనిచేస్తుంది. అందుచేత, వాక్యభాగంలో కేంద్రమైన ఆలోచన ఏంటంటే దేవుడు ఇశ్రాయేలీయులను విడిపించి మరియు ఉత్తమమైన దేశమునకు వారిని నడిపించాలని దేవుని కోరిక. పునరావృతంగా పరిగణింపబడినదానిని ఈ నిర్మాణక్రమం స్పష్టపరుస్తుంది - బహుశా వివిధ మూలాలపై ఆధారపడి - వాస్తవానికి, జాగ్రత్తగా రూపొందింపబడిన సాహిత్య పరికరం.

## దేవుని మొదట పిలుపు మరియు మోషే మొదటి స్పందన:

## "నేనెంతటి వాడను?" (3:10-12)

**10కాగా రమ్ము, నిన్ను ఫరో యొద్దకు పంపెదను; ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులోనుండి తోడుకొని పోవలెననెను. 11అందుకు మోషే - నేను ఫరో యొద్దకు వెళ్లుటకును, ఇశ్రాయేలీయులను ఐగుప్తులోనుండి తోడుకొని పోవుటకును ఎంతటివాడనని దేవునితో అనగా 12ఆయన - నిశ్చయముగా నేను నీకు తోడైయుందును, నేను నిన్ను పంపితిననుటకు ఇది నీకు సూచన; నీవు ఆ ప్రజలను ఐగుప్తులోనుండి తోడుకొని వచ్చిన తరువాత మీరు ఈ పర్వతముమీదదేవుని సేవించెదరనెను.**

**వచనము 10. ఇశ్రాయేలీయులైన ప్రజలను . . . ఐగుప్తులోనుండి తోడుకొనివచ్చుటకు**, అనగా ఫరో యెదుట నిలబడజేసే పనికి దేవుడు మోషేను పిలచాడు. దేవుడు ఇశ్రాయేలీయులను **నా ప్రజలు** అని పిలచాడు. వారు "ఆయనవారు" అనగా **ఆయన మొదట అబ్రాహామును, మరియు** తదుపరి ఆయన వీక్షించిన మరియు పితరులను (అబ్రాహాము, ఇస్సాకు, మరియు యాకోబు) మరియు వారి సంతానమును దీవించెను.

**వచనము 11.** మోషే దేవుని పిలుపుకు **నేనెంతటి వాడను . . . ?** అను ప్రశ్నతో సమాధానమిచ్చెను. నలభై సంవత్సరాల క్రితం తన ప్రజలను విడిపించుటకు మోషే ప్రయత్నించెను, కానీ వారి చేత ఆయన తిరస్కరింపడి మరియు విఫలమయ్యాడు. అసమర్థుడను లేదా అసామర్థ్యంగలవాడను అను అతని యొక్క అభిప్రాయం నిజమైన ప్రవక్తల లక్షణం.[18] తను అతి నమ్మకం గలవాడనని అనుకొను వ్యక్తి కంటే తను యోగ్యుడుకాదని ఎంచుకొన్న వ్యక్తిని దేవుడు వాడుకుంటాడని బైబిల్ ఆధారం మనకు

చూపిస్తుంది.

**వచనము 12. నేను నీకు తోడైయుందునని** చెప్పి దేవుడు స్పందించాడు. వ్యాఖ్యానకర్తల ప్రకారంగా, దేవుని స్పందన దేవుని పేరును ప్రతిబింబిస్తుంది: "నేను" అనేది హెబ్రీలో "యెహోవా" అనుదానికి సమానం[19] (3:14పై వ్యాఖ్యానమును చూడండి). విలువలెనివాడుగా మరియు సామర్థ్యం లేనివాడుగా తనను భావించుకొనిన మోషేకు దేవుడే సమాధానం. "నేను మీతో ఉన్నాను; నేను మీ ప్రక్కనుంటే, మీరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు" అని ఆయన చెప్తున్నట్లనిపించింది. ఈ ప్రాముఖ్యమైన నియమము పాత నిబంధన మొత్తం బోధించబడి మరియు క్రొత్త నిబంధనలో కూడా పునరావృతమైనది (రోమా. 8:31, 32 చూడండి).

దేవుడు అప్పుడు మోషేకు ఒక **సూచన** ఇచ్చాడు: ఇశ్రాయేలీయులు మోషే నిలబడిన ఆ **పర్వతంపై దేవునిని ఆరాధించాలి** - వాస్తవంగా జరిగిన తరువాతే కనిపించే సూచన. దేవుడు చెప్తున్నాడు, "అది జరిగినప్పుడు, నేనే దానిని చేసానని నీకు తెలుస్తుంది." Terence E. Fretheim ఇలా వ్రాసాడు,

> ఆయనను పంపించినది . . . దేవుడే? ఇది జరుగునను పిలుపు వెనుక నిలువబడింది దేవుడేనని ముందుగానే అది స్పష్టపరచబడదు. ఇదంతయు పూర్తిచేయబడి మరియు వారు ఇప్పుడు నిలువబడిన స్థలములో ఇశ్రాయేలీయులతో నిలిచి దేవునిని సేవించునప్పుడు దేవుడే తనను పంపెనని మోషేకు స్పష్టపరచబడుతుంది. దేవుడు మోషేకు తోడుగా ఉంటానని ఇచ్చిన హామీ ప్రస్తుతం మోషే తెలుసుకొన్నదానికంటే ఎక్కువ. కానీ ఈ సంఘటనలు జరిగినప్పుడు, దేవుని ఉనికి సార్థకంగా ఉండునట్లు కనిపిస్తుంది మరియు దేవుడే తన పిలుపు వెనుక నిలబడ్డాడని మోషేకు తెలుస్తుంది.[20]

సూచనలకు ఇతర ఉదాహరణలు 1 సమూ. 2:34 మరియు యెషయా 37:30తో సహా భవిష్యత్తులో గ్రహించబడతాయి.

## మోషే రెండవ స్పందన: "నీవు ఎవరవు?" (3:13-15)

**[13]మోషే చిత్తగించుము; నేను ఇశ్రాయేలీయులయొద్దకు వెళి వారిని చూచి - మీ పితరుల దేవుడు మీ యొద్దకు నన్ను పంపెనని వారితో చెప్పగా వారు - ఆయన పేరేమి అని అడిగిన యెడల వారితో నేనేమి చెప్పవలెనని దేవుని నడిగెను. [14]అందుకు దేవుడు - నేను ఉన్నవాడను అను వాడనై యున్నానని మోషేతో చెప్పెను. మరియు ఆయన - ఉండుననువాడు మీయొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెననెను. [15]మరియు దేవుడు మోషేతో నిట్లనెను - మీ పితరుల దేవుడైన యెహోవా, అనగా అబ్రాహాము దేవుడు ఇస్సాకు దేవుడు యాకోబు దేవుడునైన యెహోవా మీ యొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెను. నిరతరము నా నామము ఇదే, తరతరములకు ఇది నా జ్ఞాపకార్థ నామము.**

**వచనము 13. మోషే** యొక్క మొదటి స్పందన "నేనెంతటివాడను?" మరియు రెండవ స్పందన "నీవు ఎవరవు?" అని చెప్పబడింది. తనను అభిషేకించిన దేవుని **పేరు** ప్రజలు అడుగుతారని మోషేకు తెలుసు. Cole వివరించాడు,

> "దేవుడు ఏ నూతన పేరుతో నీకు కనిపించాడు" అని ప్రశ్నించడం అనేది దేవుని నుండి నీకు ఎటువంటి క్రొత్త ప్రత్యక్షత కలిగింది అని అడుగుటతో సమానం?" సహజంగా, పితరుల కాలంలో, పూర్వికుల దేవుని యొక్క ఏ నూతన దర్శనమైన ఒక నూతన పేరుతో సంగ్రహించబడుతుంది (ఆది. 16:13). ఇది భవిష్యత్తులో దేవుడు రక్షించు చర్యను ఎక్కువ లోతైన పరిజ్ఞానమును భద్రపరచి మరియు జ్ఞప్తికి తెస్తుంది. అందుచేత, ఈ ప్రశ్నను అడుగుటద్వార వారు పితరుల దేవుని యొక్క నూతన పేరును ఆశిస్తారని మనం గమనించాలి.[21]

**వచనములు 14, 15.** పదజాలమును ఉపయోగించుట ద్వార **దేవుడు** స్పందించాడు. హెబ్రీలో "నేను" (הָיָה, *hayah*) అను క్రియ దైవ నామమును (יהוה, *YHWH*) పోలియుంటుంది. ఈ పేరు నాలుగు హల్లులను కలిగియుంటుంది కాబట్టి, కొన్నిసార్లు ఇది "Tetragrammaton" అని పిలువబడుతుంది. ఆధునిక పండితులు సహజంగా దైవనామమును ఆంగ్లములో "Yahweh" అని అనువదిస్తారు.[22] అయితే, అనేక అంగ్ల వర్షన్లలో, హెబ్రీ పదమైన *YHWH* అనేది ప్రభువు అని అనువదించబడింది కానీ కాస్త పెద్ద (capital) అక్షరాలలో అచ్చువేయబడింది. *YHWH* అనే పదము హెబ్రీ వాక్య భాగములో కనిపించినప్పుడు "ప్రభువు" (אֲדֹנָי, *'Adonay*) చదువే యూదుల సంప్రదాయమును ప్రతిబింబిస్తుంది. ఈ సంప్రదాయం యూదుల పఠన సాధనలో ప్రతిబింబిస్తుంది.

దేవుడు పదమును తన పేరుగా ఉపయోగించినప్పుడు, "నేను నేనే" [లేదా ఎవరిని] "నేను" అని ఆయన చెప్పుతున్నాడు. మరొక అవకాశం ఏంటంటే "నేను నేనే" పద సమూహం యొక్క అర్థం దేవుడు ఉనికికి సారము, "ఉనికికి మూలం" అని పండితులు చెప్తున్నారు. అయితే, *YHWH* అనునది ప్రథమ పురుషములో ఉంది కాబట్టి "ఆయనే కారణం" అను అర్థం కావచ్చు దేవుని యొక్క శాశ్వత ఉనికిని పేరు తెలియజేయదు కానీ "చారిత్రక వ్యవహారాలలో దేవుని కార్యమును మరియు ఆయన ఉనికిని తెలియజేస్తుంది."[23]

దేవుడు ఒత్తి చూపిస్తున్నది ఏంటంటే ఆయన "Yahweh" ("ప్రభువు") అను పేరు ద్వార తెలియపరచబడాలి అనుకొన్నాడు. పూర్వము ఆయన అనేక పేర్ల (హోదా) ద్వార తెలియపరచబడ్డాడు; కానీ ఈ కోణం నుండి ఆయన యొక్క వ్యక్తిగత నామం, నిబంధన నామం, "Yahweh" ద్వార తెలియపరచబడాలి అనుకొన్నాడు. వాస్తవంగా, "Yahweh" అనేది **తరతరములకు ఇది దేవుని జ్ఞాపకార్థ నామము.** NRSV చెప్తుంది, "ఇది ఎప్పటికీ నా పేరు, మరియు ఇది తరతరములకు నా శీర్షిక." NIV ఈ విధంగా చెప్తుంది, "ఇది ఎప్పటికీ నా పేరు, తరతరములకు ఇది నా జ్ఞాపకార్థ నామము." ఇశ్రాయేలీయుల పితరుల చేత: **అబ్రాహాము, ఇస్సాకు**, మరియు **యాకోబు** అరాధించబడిన దేవుడు తానేనని ఒత్తి చెప్పాడు.

## విమోచన యొక్క ముందస్తు ప్రదర్శనం (3:16-22)

**[16]నీవు వెళ్లి ఇశ్రాయేలీయుల పెద్దలను పోగుచేసి - మీ పితరుల దేవుడైన యెహోవా, అనగా అబ్రాహాము, అనగా అబ్రాహాము ఇస్సాకు యాకోబుల దేవుడు, నాకు ప్రత్యక్షమై ఇట్లనెను - నేను మిమ్మును, ఐగుప్తులో మీకు సంభవించిన దానిని, నిశ్చయముగా చూచితిని. [17]ఐగుప్తు బాధలో నుండి పాలు తేనెలు ప్రవహించు దేశమునకు, అనగా కనానీయుల హిత్తీయుల అమోరీయుల పెరిజ్జీయుల హివ్వీయుల యెబూసీయులున్న దేశమునకు మిమ్ము రప్పించెదనని సెలవిచ్చితినని వారితో చెప్పుము. [18]వారు నీ మాట విందురు గనుక నీవును ఇశ్రాయేలీయుల పెద్దలును ఐగుప్తు రాజునొద్దకు వెళ్లి అతని చూచి - హెబ్రీయుల దేవుడైన యెహోవా మాకు ప్రత్యక్షమాయెను గనుక మేము అరణ్యమునకు మూడు దినముల ప్రయాణమంత దూరము పోయి మా దేవుడైన యెహోవాకు బలిని సమర్పించుదుము సెలవిమ్మని అతనితో చెప్పవలెను. [19]ఐగుప్తు రాజు మహాబలముతో మీ మీదికి వచ్చి మిమ్ము పోనియ్యడని నేనెరుగుదును [20]కానీ, నేను నా చెయ్యి చాపి ఐగుప్తు మధ్యమున నేను చేయదలచియున్న నా అద్భుతములన్నిటిని చూపి దాని పాడుచేసెదను. అటుతరువాత అతడు మిమ్మును పంపివేయును. [21]మరియు నేను ఈ జనుల యెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగజేసెదను గనుక మీరు వెళ్లునప్పుడు వట్టిచేతులతో వెళ్లరు. [22]ప్రతి స్త్రీయు తన పొరుగుదానిని తన యింటనుండు దానిని వెండినగలను బంగారునగలను వస్త్రములను ఇమ్మని అడిగి తీసికొని, మీరు వాటిని మీ కుమారులకును మీ కుమార్తెలకును ధరింపజేసి ఐగుప్తీయులను దోచుకొందురనెను.**

కథ సంక్షిప్తముగా, రాబోయే విమోచన సమీక్షార్థం 3:16-22లో ఇవ్వబడింది. వాస్తవంగా, నిర్గమ. 4:29-12:36లను ఈ వచనములో కనిపించే ముఖ్యమైన ఆలోచనలను వినియోగించి క్రమమును ఈ విధంగా చెప్పవచ్చు:

1. మోషే పెద్దల ఎదుట నిలబడుట (3:16, 17; 4:29-31 పోల్చండి)
2. ఫరో యెదుట ప్రత్యక్షమగుట (3:18; 5:1-3 పోల్చండి)
3. ఫరో తిరస్కరణ (3:19; 5:4-7:7 పోల్చండి)
4. దేవుని అద్భుతం (3:20; 7:8-12:29 పోల్చండి)
5. ఫరో సమ్మతి (3:20; 12:30-32 పోల్చండి)
6. ఐగుప్తీయుల నుండి బహుమానం (3:21, 22; 12:33-36 పోల్చండి).

**వచనములు 16, 17.** ముందస్తు ప్రదర్శనం, పెద్దలను పోగుచేసి మరియు వారితో మాట్లాడమని దేవుడు మోషేకు చెప్పాడు. పెద్దలు ఇశ్రాయేలులో "ప్రాతినిధ్య న్యాయ సభ్యులు లాంటివారు."[24] మోషే వారికి దేవుని సందేశమును ఇవ్వాలి. ఈ విధంగా, ఆయన ప్రవక్త వలె ఉంటాడు, ప్రవక్త అనేవాడు ఒకరి సందేశమును వేరొకరికి అందజేసేవాడు. దేవుడు వారిపట్ల మరియు వారి బాధల పట్ల శ్రద్ధ కలిగియున్నాడను

వాస్తవముతో ప్రజలకు దేవుని సందేశము మొదలౌతుంది (2:24, 25; 3:7, 9 చూడండి). ఆయన కనికరం ద్వార, **ఐగుప్తు బాధలో నుండి** ఇశ్రాయేలీయులను విమోచించి వేరే **దేశమునకు** నడిపిస్తానని దేవుడు వాగ్దానం చేసాడు (3:7, 8 పై వ్యాఖ్యానం చూడండి).

**వచనము 18. ఇశ్రాయేలు ప్రజలు** మోషే మాట ఆలకించి మరియు **అరణ్యమునకు మూడు దినముల ప్రయాణమంత దూరము పోయి యెహోవాకు బలిని సమర్పించుట** కొరకు అనుమతించమని **రాజునొద్దకు వెళ్లి** అడుగవలెను. అయితే, ఫరో వారి విన్నపమును వినడు. ఇశ్రాయేలీయులు నిజంగా ఐగుప్తును విడిచిపెట్టాలనుకొన్నప్పుడు, మూడు దినముల కొరకు అడుగుట మోసమా కాదా? Nahum M. Sarna ఈ విధంగా చెప్పారు, వారి యొక్క విన్నపం ఫరో మొండితనమును చిత్తు చేయడానికి రూపొందింపబడిన ఒక యుద్ధతంత్రం [రాజీపడని మనసు].[25]

**వచనము 19.** ఫరో ఇశ్రాయేలీయులను వెళ్లనియ్యడు, **మహాబలముతో మినహా** (וְלֹא בְּיָד חֲזָקָה, *w$^{e}$lo'b$^{e}$yad ch$^{a}$zaqah*). KJV పదజాలంను మరింత అక్షరార్థంగా ఈ విధంగా అనువదిస్తుంది, “బలమైన చేతి ద్వార కాక.” “బాహుబలం ద్వార ఒత్తిడి చేయబడితే తప్ప” అని NRSVలో ఉంది. దేవుని బాహుబలం చేత ఇశ్రాయేలీయుల విమోచన సార్థకమౌతుంది. “చాపబడిన లేదా బలమైన చేయి లేదా చెయ్యి అనేవి ఫరో శక్తిని గూర్చి వివరించుటకు వినియోగించే సహజ శాసనాలు. ఫరో కంటే అత్యధిక శక్తిగలిగిన దేవుని శక్తిని గూర్చి వివరించుటకు ఇవి నిర్గమకాండం యొక్క కథనాలన్నిటిలో వినియోగించబడ్డాయి”[26] (13:9, 14, 16 చూడండి). దేవుడు ఇశ్రాయేలీయులను విడిపించడం మాత్రమే కాదు; అయన శక్తివంతంగా వారిని విమోచించాడు.

ఈ ప్రత్యేక ప్రదర్శన ముందు రాబోయే వాటి కొరకు మోషేను సిద్ధపరచింది, మరియు ప్రత్యేకంగా ఇశ్రాయేలీయులను విడిపించాలనే తన మొదటి ప్రయత్నాలు ప్రభావరహితమయ్యాయి. ఈ విషయంలో, మరియు ఇతర విషయాలలో మోషే యొక్క పిలుపు వారు మాట్లాడే ప్రజలు వారి మాటలు వినుటకు తిరస్కరిస్తారని చెప్పబడ్డ ప్రవక్తలను పిలచిన పిలుపును పోలియున్నది (యెషయా 6:9, 10 చూడండి). ప్రారంభంలో ఫరో ప్రజలను వెళ్లనివ్వడను విషయమును దేవుడు మోషేకు తెలియజేసినప్పుడు ఇది అనేక సందర్భాలలో మొదటిది (4:21; 7:1-5; 10:1, 2; 11:9, 10 చూడండి).

**వచనము 20.** ప్రారంభంలో ఐగుప్తు రాజు ఇశ్రాయేలీయులను వెళ్లనివ్వకపోయినను, దేవుడు **అద్భుతాలు** చేస్తాడు, పది తెగుళ్లకు స్పష్టమైన సూచన (7:14-12:30). ఈ అద్భుతాలు ఐగుప్తీయులపై తీర్పు తెస్తుంది, కానీ ఇశ్రాయేలీయులకు వారు విముక్తిని ప్రసాదిస్తారు. తెగుళ్లకు ఫలితంగా, ఫరో [వారిని] **వెళ్లనిస్తాడు.**

**వచనములు 21, 22.** ఇశ్రాయేలీయులు విడిచిపెట్టేందుకు (ఐగుప్తును) మాత్రమే అనుమతించబడలేదు, కానీ వారు వారితో ఐగుప్తు యొక్క సంపదలను - **వెండినగలను బంగారునగలను వస్త్రములను** బహుమతిగా తీసుకుంటారు. ఈ వస్తువులు

పొరుగువారినుండి మరియు ఇశ్రాయేలీయుల సేవకుల నుండి పొందుకున్నవి: **ప్రతి స్త్రీయు తన పొరుగుదానిని తన యింటనుండు దానిని ఇమ్మని అడిగి తీసికొనును** (11:2, 3; 12:35, 36 చూడండి). ఇశ్రాయేలీయులకు సొంత దాసులు (బానిసలు) ఉన్నారని ఈ బాష తెలియజేస్తుంది ఈ సంబంధం తరువాత మోషే ధర్మశాస్త్రం ద్వార చెప్పబడింది. దేవుని ప్రజలు ఫరో నియంత్రణలో ఉండి మరియు కఠినమైన శ్రమను భరిస్తున్నప్పటికీ, స్పష్టంగా వారిలో కొందరు సంపన్నులాయెను. వారు "గొర్రెల మందలను" మరియు "పశువుల మందలను" కలిగియున్నారు (12:38; 9:6 చూడండి). ఇశ్రాయేలీయులు **ఐగుప్తీయులను దోచుకొందురను** సత్యము మోషేకు శుభవార్త వలె ఉండవచ్చును: దేవుడు తనకిచ్చు పనిని ఆయన చివరకు విజయవంతం చేయగలదు. తరువాత, ఐగుప్తు దేశముకు తీర్పుతీర్చి మరియు ఇశ్రాయేలీయులను "అనేక సంపదలతో" బయటకు నడిపిస్తుండగా దేవుడు అబ్రాహాముకు ఇచ్చిన వాగ్దానము నేరవేర్చబడుతుంది (ఆది. 15:14).

## అన్వయము

### దేవుడు ఏ విధంగా మానవుని సిద్ధపరుస్తాడు (అధ్యా. 1-4)

ఇశ్రాయేలీయులు ఐగుప్తులో గొప్పగా హింసించబడ్డారు. దేవుడు తన ప్రజల మొరను విన్నాడు మరియు వారిని విడిపించాలని నిర్ణయించుకొన్నాడు. విమోచన అనుమానం లేకుండా దేవుని పని అయినప్పటికీ, తన పనిని నెరవేర్చడానికి ఆయన మానవుని - మోషేను - ఉపయోగించుకొన్నాడు. దేవుడు భూమిపై నేరవేర్చాలనుకొన్న పనులను, ఆయన మానవులను ఉపయోగించుట ద్వార నెరవేర్చుతాడు. ఆయన దీనిని ఎలా చేయగలడు? అరణ్యములో నుండి ఇశ్రాయేలీయులను బయటకు నడిపించడానికిగల మోషే యొక్క సిద్ధపాటు ఆ ప్రశ్నకు సమాధానం ఇచ్చుటకు సహాయపడుతుంది. నిర్గమకాండము యొక్క మొదటి కొన్ని అధ్యాయాలు దేవుడు తన చిత్తమును జరిగించడానికి ఎవర్నైనా ఏవిధంగా సిద్ధపరుస్తాడో తెలియజేస్తుంది.

*దేవుడు మోషేను ఎన్నుకొన్నాడు.* మోషే, ఆయన తరువాత యిర్మీయాను పుట్టక మునుపే ఎన్నుకొన్నాడనడంలో అనుమానం లేదు. వాస్తవంగా, ఇది మోషే దేవునిని ఎంచుకోవలసిన అవసరమును తీసివేయలేదు (హెబ్రీ. 11:24-26 చూడండి). ఇంకను, మోషే ఒక నిర్దిష్ట పనిని చేయడానికి జన్మించాడు. మన సంగతేంటి? మనలో ప్రతి ఒక్కరి పట్ల దేవుని మనసులో ఒక ప్రత్యేక ఉద్దేశం ఉండవచ్చు. ఆ ఉద్దేశం ఏంటి? అది స్థానిక సంఘంలో ప్రత్యేక పాత్ర కావచ్చు. ఎవ్వరు చేయలేనప్పుడు నీవు సువార్తతో కొంతమందిని చేరవచ్చు; సువార్తను ఒక దేశమునకు లేదా ప్రజలకు తీసుకువెళ్లడంలో నీకు ప్రత్యేక సామార్థ్యం ఉండవచ్చు. బహుశా నీవు మాత్రమే చేయగల ఒక సేవ ఉండొచ్చు. దేవుడు మనం ఏమి చేయడం ఇష్టపడతాడో మనకి ఎలా తెలుస్తుంది? తెలుసుకోడానికి, దేవుని చేత వాడబడడానికి మనం ఇష్టపడాలి. మనం ఆయనను ఎన్నుకొనుటకు ఇష్టపడేవరకు మన పట్ల దేవుడు ఏ ఆలోచన కలిగియున్నాడో మనం

తెలుసుకోలేము.

*దేవుడు మోషేను రక్షించాడు.* దేవుడు ఎన్నుకొనినవానిని, దేవుడు కాపాడతాడు. శిశువుగా ఉన్నప్పుడు మోషే చంపబడడానికి దేవుడు అనుమతించలేదు, కాబట్టి మోషే తల్లిదండ్రులు ఆయనను రక్షించారు. మరణపుటంచు వరకు వచ్చి బ్రతికిన వారు ఈ విధంగా అడుగుతారు, "ఎందుకు? దేవుడు ఎందుకు నన్ను బ్రతికించడానికి పూనుకొన్నాడు?" ఎక్కువగా వారు ఈ విధమైన సమాధానమిస్తారు, "దేవుడు నా కొరకు ఒక పని కలిగియున్నాడు." మనం వారిని విభేదించలేము, కానీ ఆ ప్రత్యేకమైన పని ఏమిటో కనుగొనడానికి మనం వారిని ప్రోత్సహించవచ్చు. "దేవుడు మనందరినీ రక్షించలేదా? మనం జన్మించడానికి ఆయన ఎందుకు అనుమతించాడు? మన ప్రయాణంలో అయన మనల్ని ఎందుకు సురక్షితంగా ఉంచాడు?" మనకి మనం ఈ ప్రశ్నలు వేసుకోవచ్చు. బహుశా దేవుడు మనల్ని రక్షించింది ఎందుకంటే ఆయన వనంలో పని చేయుటకు మనకు ప్రత్యేక స్థలం ఉంది.

*దేవుడు మోషేను సిద్ధపరచాడు.* మోషే సిద్ధపాటు దైవకృతమైనది. ఆయన ఎందుకు సిద్ధపడుతున్నాడో ఆయనకు తెలియదు లేదా దేనిగురించైనా సిద్ధపడుతున్నాడో ఆయనకు తెలియదు. ఆయన సిద్ధపాటు మూడు దశల్లో ఉంది: (1) అయన తల్లే అయన దాది. ఆమె నుండి, అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబు దేవుని గురించి మరియు ఇశ్రాయేలు యొక్క దురవస్థ గురించి తెలిసుకొనియుండవచ్చును. ఆయన ప్రజల నుండి ఆయన విశ్వాసం వచ్చింది. (2) ఐగుప్తులో ఆయన గడిపిన సమయము ద్వార ఆయన సిద్ధపడ్డాడు. ఆ సమయము వలన, ఫరో న్యాయస్థానం యెదుటకు వెళ్లి మరియు తన సొంత నియమాల ఆధారంగా మాట్లాడగలిగాడు. ఆయనకు ఐగుప్తు న్యాయస్థానం, ఐగుప్తు సంప్రదాయం, మరియు ఐగుప్తు బాష తెలుసు. (3) గొర్రెల కాపరిగా అరణ్యంలో గడిపిన సమయం ద్వారా ఆయన సిద్ధపడ్డాడు. అరణ్య జీవితం ఎలా ఉంటుందో మిద్యానులో నేర్చుకొన్నాడు, ఇశ్రాయేలు ప్రయాణం చేయవలసిన ప్రాంతం గురించి తెలిసుకొన్నాడు మరియు గొర్రెల కాపరి జీవితానికి అలవాటు పడ్డాడు. ప్రత్యేకంగా దేవుని ప్రజలను అరణ్యములో నడిపించడానికి అవసరమైన ధోరణులను మోషే నేర్చుకొన్నాడు. నలభై సంవత్సరాల వయస్సులో ఉన్నట్లు ఎనభై యేండ్ల వయస్సులో మోషే ఆగ్రహమైన, తొందరపాటు కలిగిన, మరియు (బహుశా) అహంభావి కాదు; ఆయన తెలివైన వాడు, మరింత సహనం కలిగిన వాడు, మరియు బహుశా మృదువైనవాడు. తన యందు కాక దేవుని యందు నమ్మికయుంచిన నాయకుడిగా ఆయన సిద్ధపాటు కలిగియున్నాడు; ఆయన నిస్వార్ధ కాపరి, సేవకుడు - ఇశ్రాయేలుకు కావలసిన నాయకుడు.

నీ సిద్ధపాటు సంగతేంటి? పాఠశాల, వారసత్వం, ఇంటి జీవితం, నీ పని, నీ సంబంధాలు, నీ విజయం మరియు నీ వైఫల్యాల ద్వార దేవుడు నిన్ను సిద్ధపరుస్తున్నాడు (రోమా. 8:28). బహుశా, దేవుడు ఒక ప్రత్యేక పని కొరకు నిన్ను సిద్ధపరుస్తున్నాడు. నయముకాని క్యాన్సర్ ఒక బోధకునికి ఉన్నప్పుడు, దుఃఖమును వెళ్లబుచ్చుటకు బదులు, క్యాన్సర్ తో ఉన్న ఇతర వ్యక్తులను సేవచేయుటను ప్రారంభించాడు. ఒక తాగుబోతు మరియు మాదకద్రవ్యాలకు బానిసగానున్న ఒక

క్రైస్తవుడు తన జీవితాన్ని మార్చుకొని, విద్యను అభ్యసించి, మరియు అతను అధిగమించి వచ్చిన అదే స్థితిలోనున్న వారికి ఒక సలహాదారునిగా మారాడు.

*దేవుడు మోషేను పిలచాడు.* దేవుడు మోషేతో మండుచున్న పొదలో మాట్లాడినప్పుడు ఆయన మోషేను పిలచాడు. బహుశా ఆయన పిలుపునకు మొదటి భాగము దేవుని యొక్క ఘనతను మరియు పరిశుద్ధతను మోషే గ్రహించడం. ఇంకను, దేవుని పిలుపు వినడానికి మోషే అయిష్టంగా ఉన్నాడు! ఆయన ఈ విధంగా అభ్యంతరం పలికాడు: (1) "నేనెంతటివాడను?"; (2) "నన్ను పంపుమని చెప్పుటకు నేనెవరిని?"; (3) "వారు నన్ను నమ్మరు"; (4) "నేను మాట నేర్పరిని కాను"; (5) "మరొకరిని పంపండి." అయితే, దేవుడు కుదరదు అనే సమాధానమును అంగీకరించడు. మోషే తెలిపిన ప్రతి అభ్యంతరమునకు దేవుని వద్ద సమాధానం ఉంది.

దేవుడు ఇంకా పిలుస్తాడా? అవును. అద్భుతంగా కాదు, కానీ పరిస్థితుల ద్వార దైవాదీనంగా పిలుస్తాడు. సవాళ్లను ఎదుర్కోనడానికి మరియు ఆ సవాళ్లను మనకు అందజేయుటకు దేవుడు మనల్ని సిద్ధపరుస్తున్నాడు. ఆ సవాళ్లను ఎదుర్కొనుటకు మన హృదయాలు కదలినప్పుడు, అప్పుడు మరియు అలా దేవుడు మనల్ని పిలుస్తాడు.

దేవుడు సమాధానం కొరకు కాదు అనే దానిని తీసుకొంటాడా? అవును, ఆయన తీసుకొంటాడు. ఆయన పిలుపును అంగీకరించకుండ ఉండాలని మనం అనుకొన్నప్పటికీ, ఆయన తన ఉద్దేశాలను నెరవేర్చుకోగలడు - కానీ ఆయన మన ద్వార చేయడు (ఎస్తేరు 4:14 చూడండి). పౌలు ఈ విధంగా చెప్పాడు "ఆకాశము నుండి కలిగిన ఆ దర్శనమునకు నేను అవిధేయుడను కాక" (అపొ. 26:19) దేవుని పిలుపుకు అవిధేయత కలిగియుండడం సాధ్యమని ఈ మాటలు తేటపరుస్తున్నాయి.

*దేవుడు మోషేకు సాధికారమిచ్చాడు.* మోషే అయిష్టానికి దేవుని యొక్క మొదటి సమాధానం ఏంటంటే "నేను నీకు తోడైయుందును." ఈ రోజు మనకు దేవుని సమాధానం ఇదే (మత్తయి 28:18-20). మనకు ఆ పనిని జరిగించే శక్తిని ఇవ్వకుండా దేవుడు మనకు ఎటువంటి పనిని అప్పగించడు (ఎఫెసీ. 3:20; ఫిలిప్పీ. 4:13). "ఎప్పుడైతే (లేదా ఎక్కడికైతే) దేవుడు నడిపిస్తాడో, దేవుడు దయచేస్తాడు." దేవుని చిత్తాన్ని జరిగించాలని మనం ప్రయత్నించినప్పుడు, దేవుని పిలుపుకు స్పందించాలని ప్రయత్నించినప్పుడు, ఆయన ఉద్దేశాలను నెరవేర్చడానికి ఆయన మనకు సాధికారమును దయచేస్తాడు.

మోషే ఫరో యెదుట నిలిచి మరియు ఈ విధంగా చెప్పాడు, "నా ప్రజలను వెళ్లనిమ్మని, దేవుడు చెప్పాడు" మోషేలో ఎలాటి మార్పు వచ్చింది! ఒకవేళ ఫరో యొక్క ఆజ్ఞ తనను నదిలో ఉంచుటకు కారణం కాకపోతే ఇంతకు ముందు ఉన్నట్లుగా ఆయన ఇశ్రాయేలు బానిస కాదు. మిద్యానులో తన అనుభవాలు లేకపోతే ఆయన ఆగ్రహం, అహంకారం కలిగిన ఐగుప్తీ రాకుమారుడే కాదు. ఒకవేళ దేవుడు ఆయనను పిలువకపోతే ఆయన ఐగుప్తు నుండి పారిపోయే లేదా మిద్యాను యొక్క వాసనగొట్టే కాపరే కాదు. ఆయన వీటిల్లో ఏదీకాదు, కానీ వాటన్నిటినీ లేదా మరెక్కువ కలిగియున్నాడు. అతడు దేవుని వ్యక్తి, దేవుని ప్రతినిధి, దేవుని ప్రవక్త - ఫరోకు

సమానత్వం కలవాడు, ఉన్నతమైనవాడు - భయపడనివాడు, దేవుని చిత్తాన్ని జరిగించుటకు సిద్ధపడినవాడు, మరియు అరణ్యములో నలభై సంవత్సరములు తిరుగుబాటు ప్రజలను నడిపించే పనికి సిద్ధపడుతున్నవాడు. ఎంత గొప్ప పనులు దేవుడు ఆయన ద్వార నెరవేర్చాడు!

మన గురించి కూడా అలాటి ప్రకటనలు చేయవచ్చు. అయితే మనం పేదలం, మనం సరిపోని వారిగా అనుకొంటాం, దేవుడు మన ద్వార గొప్ప కార్యాలు నేరవేర్చుతాడు. మన జీవితంలో ఆయన చిత్తం కొరకు చూసి మరియు ఆయన పిలుపుకు స్పందించుటకు మనం కదలాలి!

## గొప్పదైన "నేను" అనే పదం (అధ్యా. 3)

నిర్గమకాండంలో ఏ అధ్యాయమైన దేవుని లక్షణాలను గూర్చి మాట్లాడుటకు ఉపయోగించవచ్చు. నిర్గమ. 3 అధ్యాయంలో "'నేను' అను గొప్ప పదము"పై ప్రసంగమును గూర్చి ఈ విధమైన దేవుని లక్షణములను చెప్పవచ్చును: (1) దేవుడు "నేను," ఉన్నవాడు, అనువాడునై ఉన్నాడు. (2) దేవుడు పరిశుద్ధుడు - ఆయన ముఖమును చూడలేనంత పరిశుద్ధుడు, దేవుని సన్నిధిలో ఒకడు తన సొంత పాపములను గ్రహించునంత పరిశుద్ధుడు. (3) మానవునితో సంబంధం ఏర్పాటు చేసుకొనుటకు దిగివచ్చాడు; ఆయన పితరుల దేవుడు. (4) దేవుడు భూతకాలంలో ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి విమోచించినవాడు మరియు ఈ రోజు మానవాళి అంతటిని విడిపించు కనికరముగల విమోచకుడు.

## పరిశుద్ధ స్థలం (3:1-6)

దేవుడు ప్రత్యేక్షమైనప్పుడు మోషే నిలిచియున్న స్థలము కేవలం "పరిశుద్ధ స్థలము" ఎందుకంటే దేవుడు దానితో సంబంధం ఉన్నవాడు మరియు దానితో సంబంధం ఉన్నంత వరకే. ఈ రోజు ఈ లోకంలో ఏదియు కూడా "పరిశుద్ధమైన స్థలం" కాదు. నిర్గమ. 3:5లో ఉన్నట్లుగా, "పరిశుద్ధ స్థలం" అనేది అదే అర్థంతో "పరిశుద్ధం" మనే కాదు. క్రీస్తు ఏ సంఘము కొరకు చనిపోయాడో ఆ సంఘమే ఈ లోకంలో "పరిశుద్ధ స్థలమునకు" సన్నిహితమైనది. Abraham Lincoln, Gettysburgలో మాట్లాడుతూ ఇలా చెప్పాడు Gettysburg, Pennsylvaniaల యుద్ధ భూమిలో చనిపోయినవాడు దానిని ప్రతిష్టించాడు (చేసాడు, అంటే, "పరిశుద్ధపరచాడు"). దేవునితో సంబంధం ఉన్న విషయాలు అనగా సంఘము, బైబిల్, ఆరాధన, మరియు దేవుని పేరుతో నున్న విషయాలకు గొప్ప గౌరవమును ఇవ్వడం మనం నేర్చుకోవాలి.

## యేసు, గొప్ప "నేను" అయ్యున్నాడు (3:14)

క్రొత్త నిబంధనలో "నేనే" అనేమాటను యేసు ఉపయోగించాడు (యోహా. 8:24, 58 చూడండి), "నేనే" అని నిర్గమ. 3:14లో పిలచిన దేవునితో ఆయనను గుర్తించుకొన్నాడు.

దేవుడు ఎవరు మరియు ఏమైయున్నాడో, యేసు కూడా "ఉన్నవాడు" అనువాడు. యోహాను సువార్తలో యేసు యొక్క యేడు "నేను" అనే వచనాలు పాత నిబంధనలోని దేవుని లక్షణాలతో బహుశా పోల్చవచ్చు. అలాటి బోధన యొక్క లక్ష్యం ఏంటంటే యేసు దైవత్వమును ప్రకటించడం కొరకు మరియు దేవుడు ప్రజలతో ఏవిధంగా శ్రద్ధ కలిగియున్నాడో అదే విధంగా ఆయన మన పట్ల శ్రద్ధ కలిగియున్నాడని తెలియజేయుటకు.

---

సూచనలు

[1]ఒకే సత్యమైన దేవుని యందు విశ్వాసులైన ప్రాచీన కాలంలో ఇశ్రాయేలీయులు కాని మత నాయకుల జాబితాలో బిలామును కూడా జతచేయవచ్చు (సంఖ్యా. 22-24). అయితే, ఏ దేవుని పేరు తరుపునైనా మాట్లాడగలిగే ప్రవక్త మరియు ఇతని నుండి ఎవరైనా సమాధానం కొరకు ఎదురుచూడవలసిందే. [2]నిర్గమ. 3:1 పై గమనికలు, Bruce M. Metzger and Roland E. Murphy, eds., *The New Oxford Annotated Bible with the Apocrypha*, rev. and enl. (New York: Oxford University Press, 1991), 72; Nahum M. Sarna, *Exploring Exodus: The Origins of Biblical Israel* (New York: Schocken Books, 1996), 38. [3]Ibid., 38-39. "Prolepsis" అనేది జరగబోయేదానిని వర్తమానంలో ప్రభావితంగా చూపే భాషా రూపం. (*The New Lexicon Webster's Encyclopedic Dictionary of the English Language*, deluxe ed. [Danbury, Conn.: Lexicon Publishers, 1992], 800.) [4]Terence E. Fretheim, *Exodus*, Interpretation: A Bible Commentary for Teaching and Preaching (Louisville: John Knox Press, 1991), 51. [5]Note on Genesis 16:7, Metzger and Murphy, 20. Compare Gen. 16:13; 21:17, 19; Ex. 14:19. [6]Sarna, 41. [7]Note on Exodus 3:5, Metzger and Murphy, 72. [8]Sarna, 44. [9]Ibid., 45. [10]Note on Exodus 3:8, Metzger and Murphy, 72.

[11]Sarna, 46-47. [12]Ibid, 47. [13]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary,* Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 66-67. [14]Sarna, 49. [15]Cole, 67. [16]Ibid. [17]John Gray, ఉదాహరణకు, 7 మరియు 8 వచనాలు Jకు ఆపాదించబడినవి (the Yahwist) మరియు 9 నుండి 15 వరకు E (the Elohist). (John Gray, "The Book of Exodus," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles Laymon [Nashville: Abingdon Press, 1971], 34.) [18]Sarna, 49. [19]Cole, 68. [20]Fretheim, 62.

[21]Cole, 69. [22]కొన్ని ఆంగ్ల వెర్షన్లను Tetragrammaton ను "Jehovah," అని భాషాంతరీకరణ చేసాయిఇవి హెబ్రీలో ఉన్న *yod* (י) మరియు *waw* (ו) అనువాటికి బదులుగా "j" మరియు "v" అను ఉపయోగించు మునుపటి జర్మన్ స్కాలర్షిప్ ను ప్రతిబింబిస్తాయి. అను ఈ హల్లులకు "y" మరియు "w" అను అక్షరాలను ఆంగ్ల స్కాలర్షిప్ ఇష్టపడుతుంది. [23]Note on Exodus 3:14, Metzger and Murphy, 72. [24]Sarna, 53. నిర్గమ. 4:29; 12:21; 17:5, 6; 18:12; 19:7; 24:1, 9, 14లో పెద్దలు గురించి చెప్పబడింది. [25]Ibid., 55. [26]John H. Walton and Victor H. Matthews, *Genesis-Deuteronomy*, The IVP Bible Background Commentary (Downers Grove, Ill.: InterVarsity Press, 1997), 89.